ఆకాశవాణి కేంద్రం హైదరాబాద్,

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 30.08.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు మహారాష్ట్రలోని ముంబై , పాల్ఘర్‌లలో పర్యటిస్తారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.
2. బొగ్గు మంత్రిత్వ శాఖ బొగ్గు నిల్వ, రవాణ పథకం కింద 38 ప్రాధాన్య రైలు ప్రాజెక్టులను గుర్తించింది.
3. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో నిన్న భద్రతా బలగాల తో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మరణించారు.
4. పారిస్ లో జరుగుతున్న పారాలింపిక్స్‌లో ఈరోజు ముగ్గురు భారతీయ అథ్లెట్లు వివిధ విభాగాల్లో పోటీ పడతారు.

## PM - MAHARASHTRA VISIT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు మహారాష్ట్రలోని ముంబై, పాల్ఘర్‌లలో పర్యటిస్తారు. ఉదయం 11 గంటలకు , ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ ( GFF) 2024లో ప్రధానమంత్రి ప్రసంగిస్తారు. ఆ తర్వాత , మధ్యాహ్నం 1:30 గంటలకు, పాల్ఘర్‌లోని సిడ్కో గ్రౌండ్‌లో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం , వాధ్వన్ పోర్టుకు శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టు వ్యయం దాదాపు 76 వేల కోట్ల రూపాయలు. పెద్ద కంటైనర్ నౌకలను అందించడం, అల్ట్రా-లార్జ్ కార్గో షిప్‌లకు వసతి కల్పించడం ద్వారా దేశం వాణిజ్యం , ఆర్థిక వృద్ధిని పెంచే ప్రపంచ స్థాయి సముద్ర మార్గాలను ఏర్పాటు చేయడం దీని లక్ష్యం. పాల్ఘర్ జిల్లాలోని దహను పట్టణానికి సమీపంలో ఉన్న వాధ్వన్ నౌకాశ్రయం భారతదేశంలోని సముద్ర అంతర్భాగ నౌకాశ్రయాలలో ఒకటిగా ఉంటుంది . అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాలకు ప్రత్యక్ష కనెక్టివిటీని అందిస్తుంది , రవాణా సమయాలు , ఖర్చులను తగ్గిస్తుంది. దాదాపు ఒక వెయ్యి

560 కోట్ల రూపాయల విలువైన 218 ఫిషరీస్ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కూడా ప్రధానమంత్రి చే స్తారు. ఈ కార్యక్రమాల వల్ల మత్స్య రంగంలో ఐదు లక్షలకు పైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.

**NSD**

**COAL-RAILWAYS**

బొగ్గు మంత్రిత్వ శాఖ బొగ్గు నిల్వ, రవాణ పథకం కింద 38 ప్రాధాన్య రైలు ప్రాజెక్టులను గుర్తించింది. రైల్వే మంత్రిత్వ శాఖ సమన్వయంతో ప్రాజెక్ట్ వేగ వంతం అవుతుంది . రైలు కనెక్టివిటీని మెరుగుపరచడం, సకాలంలో బొగ్గు సరఫరా చేయడం, ఇందుకయ్యే ఖర్చులను తగ్గించడం, దేశ వ్యాప్తంగా బొగ్గు రవాణా మొత్తం సామర్థ్యాన్ని పెంచడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం. ఒడిశాలో రెండు ముఖ్యమైన రైలు ప్రాజెక్టులను ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది. మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ , ప్రైవేట్ గనుల ద్వారా నిర్వహి స్తున్న గనుల నుండి బొగ్గు తరలింపును సర్దేగా-భలుముడ డబుల్ లైన్ సులభం గా చేరవేస్తుంది. అదే విధంగా బార్‌గఢ్ రోడ్-నవాపరా రోడ్ కొత్త సింగిల్ లైన్ ద్వారా తాల్చెర్ కోల్‌ఫీల్డ్ నుంచి కూడా బొగ్గును సులభంగా తరలిస్తుంది.

**NSD**

జైశంకర్

జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం భారత్ లో క్యాంపస్ ఏర్పాటు చేయనున్న సౌత్ ఆంప్టన్ విశ్వవిద్యాలయానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అనుమతి పత్రం అందజేసింది. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ ఆధ్వర్యంలో యూజీసీ చైర్మన్ ఎమ్ జగదీశ్ కుమార్ ఈ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా డా. జైశంకర్ మాట్లాడుతూ ... భారత దేశం, యునైటెడ్ కింగ్ డమ్ ల మధ్య ఉన్న బలమైన బహుపాక్షిక సంబంధాలకు ఇది నిదర్శనమని, దీనిలో విద్య ప్రధానమైన మూలస్థంభమని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానం 2020 భారత్ అంతర్జాతీయీకరణను ప్రోత్సహించి దేశాన్ని విద్యా రంగంలో

ప్రపంచస్థాయిలో అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి అన్నారు. భారత్ ను అత్యుత్తమ విద్యా కేంద్రం గా ఏర్పాటు చేసి విదేశీ విద్యార్థులను ఆకర్షించడం , విదేశీ విశ్వవిద్యాలయ క్యాంపస్ లను దేశంలో ఏర్పాటు చేయడం , భారతీయ విద్యార్థులు , అధ్యాపకుల్లో ప్రపంచస్థాయి సామర్థ్యాలను పెంపొందిస్తుందని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యారంగంలో భారత్ ను అగ్రగామిగా నిలిపేందుకు ఇది దోహపడుతుందని జైశంకర్ తెలిపారు.

ఎన్ ఎస్ డి

**NT -FICCI-AWARDS**

భారత వాణిజ్య, పారిశ్రామిక సమాఖ్య FICCI నిన్న న్యూఢిల్లీలో యంగ్ లీడర్ అవార్డ్స్ మొదటి ఎడిషన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర యువజన వ్యవహారాల కార్యదర్శి మీటా రాజీవ్‌లోచన్ ప్రసంగిస్తూ... యువతకు అనుభవపూర్వకంగా నేర్చుకోవడంతో పాటు స్వయం ఉపాధి ప్రాముఖ్యతను తెలియజేసేందుకు మంత్రిత్వ శాఖ కృషి చేస్తోందన్నారు. వ్యాపారంలో నైతికత చాలా కీలకమని , అలాగే వస్తువులు, సేవలలో నాణ్యతకు నిబద్ధత ఉం డాలని ఆమె తెలిపారు. యువ నాయకుల అవార్డు గ్రహీతలను కూడా అభినందించారు.

**NSD**

**BJP CEC MEETING**

బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం నిన్న న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ హర్యానా ఎన్నికల ఇంచార్జి, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఇతర పార్టీ సీనియర్ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. త్వరలో జరగనున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల పేర్లను ఖరారు చేసేందుకు ఈ సమావేశం జరిగింది. మరోవైపు బీజేపీ హర్యానా కోర్ కమిటీ సమావేశం న్యూఢిల్లీలో మధ్యాహ్నం జరిగింది. నడ్డా నివాసంలో జరిగిన ఈ సమావేశంలో అమిత్ షా, ప్రధాన్, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. **NSD**

**CHHATTISGARH-ENCOUNTER**

ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో నిన్న భద్రతా బలగాల తో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మరణించారు. ఎన్‌కౌంటర్ తర్వాత , భద్రతా దళాలు సంఘటనా స్థలం నుండి రెండు రైఫిల్‌స్ తో పాటు పెద్ద మొత్తంలో మందుగుండు సామాగ్రిని, మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి. కంకేర్ జిల్లా సరిహద్దులో 30 మందికి పైగా మావోయిస్టులు ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో , సరిహద్దు భద్రతా దళం, జిల్లా రిజర్వ్ గార్డ్ , ప్రత్యేక టాస్క్ ఫోర్స్ సంయుక్త బృందం గాలింపు జరిపేందుకు వెళ్లిందని నారాయణపూర్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ప్రభాత్ కుమార్ తెలిపారు. ఈ గాలింపు సమయంలో మావోయిస్టులు భద్రతా దళాల బృందంపై మెరుపుదాడి చేశారు. ప్రతీగా భద్రతా దళాలు జరిపిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు.

**NSD**

**J&K PHASE 1 SCRUTINY**

జమ్ము కశ్మీర్ లో వచ్చే నెల 18వ తేదీన జరిగే మొదటి విడత అసెంబ్లీ ఎన్నికలకు దాఖలైన నామినేషన్లలో 244 చెల్లుబాటు అవుతాయని ఎన్నికల సంఘం తెలిపింది. మరో 35 మంది అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించారు. కశ్మీర్ లోయలో 23 నామినేషన్లు తిరస్కరించగా, జమ్ము డివిజన్ లో 12 నామినేషన్లు తిరస్కరించారు. ఈనెల 30 లోగా అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి గడువు ఉంది. కాగా.. ఆరు జిల్లాల్లో 26 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలను ప్రకటిస్తూ భారత ఎన్నికల సంఘం నిన్న నోటిఫికేషన్ విడుదల చేసింది. గందర్బల్, బడగావ్, శ్రీ నగర్, పూంచ్, రియాసీ, రాజౌరి జిల్లాల్లో సెప్టెంబర్ 25వ తేదీన రెండో విడత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి.

NSD

**PARIS PARALYMPICS**

పారిస్ లో జరుగుతున్న పారాలింపిక్స్ లో ఈరోజు ముగ్గురు భారతీయ అథ్లెట్లు వివిధ విభాగాల్లో పోటీ పడతారు. భారత మిక్స్ డ్ కాంపౌండ్ ఆర్చరీ టీమ్ - శీతల్ దేవి , రాకేష్

కుమార్ సంయుక్తంగా 1399 స్కోరు చేసి కొత్త పారాలింపిక్ రికార్డును నెలకొల్పారు. వచ్చే నెల 2వ తేదీన వీరిద్దరూ టాప్ సీడ్‌లుగా క్వార్టర్   ఫైనల్‌లోకి ప్రవేశిస్తారు. పారాలింపిక్స్  లో 2వ రోజు,  భారత అథ్లెట్లు ఈరోజు వివిధ   పోటీల్లో  పాల్గొంటారు. టోక్యో డబుల్ మెడలిస్ట్ అవని లేఖరా R2 మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్  SH1 క్వాలిఫికేషన్, ఫైనల్‌లో పోటీపడుతుంది. ఇదే పోటీలో మోనా అగర్వాల్ కూడా పాల్గొం టుంది. టోక్యో పారాలింపిక్స్ రజత పతక విజేత సుహాస్ యతిరాజ్ తన రెండవ గ్రూప్ స్టేజ్ మ్యాచ్ ఆడతారు.

**NSD**

**SHUKLA MP-I 30.08.2024**

**PM - MAHARASHTRA VISIT**

Prime Minister Narendra Modi will visit Mumbai and Palghar in Maharashtra today. At around 11 AM, Prime Minister will address Global Fintech Fest (GFF) 2024 at the Jio World Convention Centre in Mumbai. Thereafter, at around 1:30 PM, Mr Modi will inaugurate and lay the foundation stone of various development projects at CIDCO ground, Palghar. He will lay the foundation stone of Vadhvan Port. The cost of this project is around 76 thousand crore rupees. It aims to establish a world-class maritime gateway that will boost the country's trade and economic growth by catering to large container vessels, offering deeper drafts, and accommodating ultra-large cargo ships. Vadhvan Port, located near Dahanu town in Palghar district, will be one of India's largest deep-water ports and will provide direct connectivity to international shipping routes, reducing transit times and costs. Prime Minister will also inaugurate and lay the foundation stone of 218 fisheries projects worth around one thousand 560 crores rupees. These initiatives are expected to generate more than five lakh employment opportunities in the fisheries sector. Mr Modi will also launch the National Roll Out of Vessel Communication and Support system at a cost of around 360 crore rupees.

CB/**Anand/0450**

**SHUKLA MP-I 30.08.2024**

**BJP CEC MEETING**

The Central Election Committee meeting of BJP was held at the party headquarters in New Delhi yesterday evening. Prime Minister Narendra Modi, Home Minister Amit Shah, BJP President J P Nadda, party's Haryana

election incharge and Union Minister Dharmendra Pradhan and other senior party leaders attended the meeting. The meeting was held to finalise the name of the candidates for the upcoming Haryana assembly polls. Meanwhile, a meeting of BJP's Haryana core committee was held in New Delhi in the afternoon. The meeting, which took place at Mr Nadda's residence, was attended Mr Shah, Mr Pradhan and senior party leaders among others.

**CB/ANUPAM/**0400

**BAIG: KAMAL NP-I 29.08.2024**

**NT -FICCI-AWARDS**

Federation of Indian Chambers of Commerce and Industry FICCI today organised the first edition of Young Leader Awards in New Delhi. Union Youth Affairs Secretary Meeta Rajivlochan addressed the event and highlighted that the Ministry is working to encourage the young people to engage in experiencial learning with the industry and the importance of self employment. Mrs. Rajivlochan also said robust changes that have occurred in the last few years including digital public infrastructure. She said, single tax GST is a step towards transforming the economic landscape of the country. She also added that ethics in business is crucial and also the commitment to quality in goods and services. The Secretary also congratulated the recipient of the young leaders' awards and asked them to onboard on the **MyBharat.Gov.in**, a youth portal of the government to provide a mechanism to mentor young people.

**<><>Sumit/Saklen/2249**

**PKM :: LAXMI EP-I 29.08.2024**

**CHHATTISGARH-ENCOUNTER**

In Chhattisgarh, three female Maoists were killed in an encounter with security forces in Narayanpur district today. After the encounter, the security forces recovered the bodies of the killed Maoists along with two rifles and a large amount of Maoist material from the spot. Narayanpur district Superintendent of Police Prabhat Kumar said that after receiving intelligence inputs about the presence of more than 30 Maoists on the border of Kanker district, a joint team of Border Security Force, District Reserve Guard and Special Task Force was sent for searching. During the search operation, the Maoists ambushed the team, in retaliatory action by the security forces, three Maoists were killed.

**<>Vikalp Shukla/Chhattisgarh/MAIL/1948 hrs.**

**SHUKLA MP-I 30.08.2024**

**COAL-RAILWAYS**

The Ministry of Coal has identified 38 priority rail projects under the coal logistics plan. The project will be fast-tracked in close coordination with the Ministry of Railways. The primary focus of the project is improving rail connectivity, ensuring timely coal supply, reducing logistics costs, and enhancing the overall efficiency of coal transportation across the country. Among these projects, the government has recently approved two significant rail projects in Odisha. The Sardega-Bhalumuda double line will facilitate the evacuation of coal from mines operated by Mahanadi Coalfields Limited (MCL) and several private mines. Similarly the Bargarh Road-Nawapara Road new single line will improve the coal evacuation from the Talcher Coalfield.

**CB/PRIYA/0455**

**SHUIKLA MP-II 30.08.2024**

**PARIS PARALYMPICS**

At the Paris Paralympics, the Indian mixed compound archery team of Sheetal Devi and Rakesh Kumar set a new Paralympic record with a combined score of 1399. The duo will head into the quarterfinals as top seeds on 2nd of next month. On Day 2 of the Paris Paralympics, Indian athletes will be in action across various events today. Tokyo double medalist Avani Lekhara will compete in the R2 Women's 10 meter Air Rifle SH1 Qualification and Final, hoping to add another medal to her collection. Mona Agarwal will also participate in the same event. Suhas Yathiraj, Tokyo Paralympics silver medalist, will play his second group stage match. Athletics events will kick off with three Indian para athletes competing in medal events today.

**CB/BAIG/V.SOURCES/0427**